# శకునపక్షి

## — ఎస్. నూర్ అహ్మద్

ఆకాశంలో ఎండకాసే డ్యూటీ కొచ్చి అప్పటికే చాలా సేపయ్యిందేమో సూర్యుడు చిరాకుతో చిరచిర్లాడుతూ లోకాన్ని కాల్చేస్తున్నాడు. ఎండ తాకిడికి మండిపోతూ నిలువెల్లా చెమటలు కారిపోతున్నా. అవతలేదో కొంపలంటుకుపోతున్నట్లు రోడ్లమీధ పరుగులు తీస్తున్న జనంతో పాటు పూర్తిగా ఎయిర్ కండీషన్ చేయబడిన వాతావరణంలో వున్న జాతీయ బ్యాంకు సిబ్బందికి ఆ చల్లటి ప్రదేశంలోనూ నిలువెల్లా చెమటలు పడుతున్నాయి.

కానీ వారి చెమటలకు కారణం కాలుతున్న సూర్యుడు కాదు, ఆరోజే బ్యాంకుకు రాబోతున్న కొత్త మేనేజర్.

ఆ వచ్చే మేనేజర్ ఎలా వుంటాడో ఎలాంటి వాడో తెలియక బ్యాంకు సిబ్బందికి టెన్షన్‌తో గుండెలదురుతూ, అరిచేతుల్లో చెమటలు పడుతున్నాయి.

అప్పటికే పదకొండు గంటలు కావొస్తుండటంతో బ్యాంకు సిబ్బంది అందరూ చేతుల్లో పూలమాలలు పట్టుకొని, కొత్త మేనేజర్‌కై ఎదురు చూస్తూ వాకిట్లోనే నిలబడ్డారు. ఎన్నికలు ఫలితాలకై ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లా వారలా ఎదురు చూస్తుండగానే కొత్తమేనేజర్ సుబ్బారావు తన పాత స్కూటర్ మీద బ్యాంకు కాంపౌండ్లోకి దిగబడ్డాడు.

స్కూటరు మీదున్న బ్యాంకు గుర్తు, మునుపెన్నడూ చూడని కొత్త మొఖమూ చూడగానే సిబ్బందికి అతనే కొత్త మేనేజరని అర్థమై, గట్టు తెంచుకున్న వరద ప్రవాహంలా అందరూ ఒక్కసారిగా పూలదండలతో అతని మీద దాడి చేసారు. కొత్త మేనేజర్ మెడలో ముందుగా ఎవరు దండ వేయాలనే పోటా, పోటీ ప్రయత్నాల్లో ఒకరినొకరు తోసుకుంటూ, దొబ్బుకుంటూ నానా హడావుడి చేసి మొత్తానికి పూలదండలు వేసామనిపించారు.

తట్టుకోలేని వారి అభిమానానికి తబ్బిబ్బయిపోతూ సుబ్బారావు బ్యాంకు మెట్లు ఎక్కుతుండగానే అప్పటిదాకా గూర్ఖా కూర్చొనే స్టూలు పక్కనే నిలబడి అదనుకోసం ఎదురుచూస్తున్న హంతకుడిలా పొంచివున్న శంకర్ నారాయణ గభాలున స్టూలు మీదికి ఎక్కేసాడు.

ఇక్కడ అతని గురించి చెప్పాల్సిన విషయం ఒకటుంది. ఆ బ్యాంకులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న శంకర్ నారాయణకు ఉపన్యాసాలంటే తగని పిచ్చి. తనను ఒక గొప్ప మేధావిగా, వక్తగా నిరూపించుకొనే ప్రయత్నంలో అవకాశం దొరికితే అమలాపురం నుండి అమెరికా ద్వారా ఏ అంశం మీదైనా ఆపకుండా, అనర్గళంగా మాట్లాడే అతనుగానీ, స్టూలు ఎక్కడా... ఇక అంతే సంగతులు, అవతలి వాళ్ళు మూర్ఛపోయేంత వరకూ మాట్లాడుతూనే ఉంటాడు.

అలాంటి శంకర్ నారాయణ కొత్త మేనేజర్ రాక సందర్భంగా మాట్లాడటానికి స్టూలు ఎక్కేసాడు.

"మహాజనులారా! ఈ రోజెంతో సుదినం. మన బ్యాంకుల్లో గుమాస్తాగా ఉద్యోగంలో చేరి, అనతి కాలంలోనే తన సామర్థ్యం నిరూపించుకొని మేనేజర్ స్థాయికి చేరుకున్న సుబ్బారావు లాంటి గొప్ప వ్యక్తి మన బ్రాంచ్ మేనేజర్‌గా రావడం మనందరి అదృష్టం. ఆయన దీక్షా దక్షతలను గురించి మీరు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి ఉన్నత వ్యక్తి, మహావ్యక్తి, మేధావి, విద్యావేత్త, అపర చాణుక్యుడు, చంద్రగుప్తుడు, దానకర్ణుడు, కార్యశీలుడు, ఇంద్రుడు, చంద్రుడు... మహానుభావుడు ఈ రోజు మన ముందు కేవలం ఒక బ్రాంచ్ మేనేజర్‌గా నిలబడివున్నా, త్వరలోనే ఆయన మన బ్యాంకు డి.ఎం.గా, డి.జి.ఎం.గా, జి.ఎం.గా ఛైర్మెన్‌గా కూడా ఎదగాలని, అంతేకాకుండా రిజర్వు బ్యాంకు ఛైర్మన్‌గా, ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు ఛైర్మన్‌గా, దాని తర్వాత స్విస్ బ్యాంకు ఛైర్మన్‌గా...." అంటూ నారాయణ ఇంకా ఏదో చెప్పబోతుండగానే,

అతని ఉపన్యాసం వింటున్న సుబ్బారావు కడుపులో తిప్పినట్లయి, వాంతి కొస్తున్నట్లు వికారంగా మొఖం పెట్టాడు. అతని ముఖ కవళికలు గమనిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ ఇక నారాయణ తన ఉపన్యాసం ఆపకపోతే వచ్చే ప్రమాదం ఊహించి, అతన్ని స్టూల్ మీది నుండి కిందికి లాగేయడంతో నారాయణ వాగ్ధాటికి ఆనకట్ట పడింది.

అయితే అప్పటికే వడదెబ్బ పోకినట్లు సుబ్బారావు వదనమంతా వడలిపోతుండగా, గుండె దడ పెరిగి నీరసించిపోయాడు. అతని పరిస్థితికి గమనించిన సిబ్బంది ఆసరా ఇచ్చి మేనేజర్ ఛాంబర్లోకి నడిపించారు.

* * * *

చల్లటి ఏ.సి. గదిలో కూర్చొని రెండు గ్లాసుల నీళ్ళు తాగిన తర్వాతగానీ సుబ్బారావు తేరుకోలేకపోయాడు. గుండెదడ తగ్గి అతను స్థిమితపడ్డాక అప్పటిదాకా ఆ ఛాంబర్‌లోనే మౌనంగా నిలబడిన బ్యాంకు సిబ్బంది ఒక్కొక్కరుగా తమను తాము పరిచయం చేసుకున్నారు. ఆ తంతు ముగిసాక,

"సార్, .... మీకు టవున్లో ఇల్లు చూసి పెట్టమంటారా?" అని సీనియర్ క్లర్క్ సూరి అడిగాడు.

"ఆ, అవసరం లేదులేవయ్యా, నేను నిన్ననే ఇల్లు తీసుకొని అందులోకి దిగిపోయాకనే డ్యూటీలో జాయిన్ అయ్యాను. ఏమో అనుకున్నానుగానీ హిందూపురంలో ఇంటి అద్దెలు చాలా చౌకేనయ్యా... వేరే చోట వెయ్యి రూపాయలు పెట్టినా దొరకనంత పెద్దిల్లు, అది కూడా మంచి నీళ్ళ వసతి ఉన్న ఇల్లు, పైసా అడ్వాన్సు లేకుండా ఇక్కడ నాలుగొందలకే దొరికింది. ఇల్లు బాగా నచ్చడంతో నిన్ననే మావాళ్ళను తీసుకొచ్చి పాలు పొంగించేసాను..." అని చెప్పాడు సుబ్బారావు.

"ఈ ఊళ్ళో ఇల్లు చౌకగా దొరకడమా? అది కూడా నీళ్ళ వసతి వున్న ఇల్లు పైసా అడ్వాన్సు లేకుండా ఇవ్వడమా? జానెడు గదిని జాగరనుకొని వేలకు వేల అడ్వాన్సులు అడిగే చోట ఇలా జరగడమా? ఇది కలా? నిజమా,. .. ఒక వేళ ఇది నిజమే అయితే ఆ ఇంట్లో తప్పకుండా ఏదో కిరికిరి ఉండి ఉంటుంది." అని సాలోచనగా చెప్పాడు సూరి.

"కొంపదీసి ఆ ఇంట్లో దెయ్యాలేమైనా ఉన్నాయేమో విచారించుకున్నారా సార్" అని సాగదీస్తూ అడిగింది క్యాషియర్ విశాలాక్షి.

"మనుషులే దెయ్యాలైపోయి సాటి మనిషిని పీక్కుతింటున్న ఈ ఇరవైయ్యో శతాబ్దంలో దెయ్యాలు, భూతాలు ఉన్నాయంటే నేను చచ్చినా నమ్మను..." అని కొట్టిపారేసాడు. ఫీల్డ్ ఆఫీసర్ వరాంకుశం.

"ఇంతకూ మీరు ఇల్లు దొరికింది ఏ వీధిలో సార్" అని అడిగాడు అటెండర్ అప్పారావు.

"బి.పి. స్ట్రీట్... అదేనయ్యా భాస్కర పంతులు వీధిలో..." అని చెప్పాడు సుబ్బారావు.

అంతే ఆ మాట వినగానే బ్యాంకు సిబ్బంది అందరూ స్థాణువైపోయారు. కొద్ది క్షణాల తర్వాత వారు మెల్లగా తేరుకుంటూ, భయం లాంటి భావమేదో మొఖాల్లో చోటు చేసుకుంటుండగా...

"ఆ వీధిలో ఇల్లు తీసుకున్నారా? ఎంత పని చేసార్సార్..." అని వాపోయారందరూ.

వాళ్ళ మొఖాల్లో వచ్చిన మార్పు గమనించి,

"ఏందయ్యా... ఆ వీధి పేరు వినగానే మీరంతా అలాగైపోయారు... కొంప దీసి ఆ సందులో పోలీసులు, రౌడీల్లాంటి ప్రమాదకరమైన మనుషులేమైనా ఉన్నారా?" అని సందేహంగా అడిగాడు సుబ్బారావు.

"పాపం... రౌడీలు పోలీసులదేముందిసార్, అడిగినప్పుడు మామూళ్ళు





ఇచ్చేస్తే మన జోలికి రాకుండా ఉంటారు గానీ, అంతకంటే ప్రమాదకరమైన మనిషి ఆ వీధిలోనే ఉన్నాడ్సార్..." అని చెప్పాడు అసిస్టెంట్ మేనేజర్ మునిరాజు.

"భయంకరమైన మనిషి ఏమిటయ్యా, నువ్వు చెప్పున్నదేమిటో నాకేం అర్థం కావడంలేదు" అని గట్టిగా చెప్పాడు సుబ్బారావు.

"సార్, అతని పేరు కృష్ణమూర్తి, అతనో రిటైర్డ్ ఉద్యోగి. మామూలుగా క్రిష్ణమూర్తి అంటే ఎవరికీ తెలియదుగానీ దుశ్శకునం క్రిష్ణమూర్తి అంటే ఈ వూళ్ళో తెలీనోడు ఎవడూ లేడ్సార్, చూడ్డానికి అతను మామూలుగానే కన్పిస్తాడు గానీ పనిమీద ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు అతను గాని ఎదురొచ్చాడా? అంతే సంగతులు. ఆ పని జరక్కపోవడమే కాదు, ఒక్కోసారి ఊహించని ప్రమాదాలు కూడా జరిగి ప్రాణం పోయినంత పని అవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే అదేదో సినిమాలో "ఐరెన్‌లెగ్" అంటారే, ఆ విధంగా అతను మనిషే పెద్ద ఐరెన్‌లెగ్ అన్నమాట. అతని శకునానికి భయపడే ఆ వీధిలోకి కొత్తగా ఎవరూ చేరరు. అందుకే మీకాఇల్లు అంత చవగ్గా ఇచ్చేసారు" అని వివరించాడు మునిరాజు.

శకునాలంటే నమ్మకం ఉన్న సుబ్బారావుకు అతను చెప్పింది వింటుంటే లోలోపల భయం పెరిగిపోయింది. అయినా వాళ్ళు చెప్పున్నది అతిశయోక్తి

అన్వేంచి,

"మీరు చెవ్పున్నది నిజమేనంటే వమ్మబుద్ధి కావడంలేదయ్యా... ఒక మనిషి శకునం వల్ల అంతటి గొడవ జరుగుతుందా?" అని అడిగాడు.

"ఎవరో చెప్పింది విని మేము మీరు చెవ్పడం లేద్సార్. ఆ క్రిష్ణమూర్తి మన బ్యాంకు ఖాతాదారుడు, అందరికీ పరిచయస్తుడు కావడంవల్ల మా స్వంత అనుభవం మీద తెలుసుకున్న విషయమే మీకు చెవ్పున్నాము" అన్నాడు శంకర్ నారాయణ.

ఆ విషయం గురించి ఒక్కొక్కరూ తమ స్వీయానుభవాలు చెవ్పడం మొదలుపెట్టారు.

"నారాయణ చెప్పింది నిజమేసార్! ఒకసారి నేను మా పెద్దోడికి పిల్లని చూద్దామని అమ్మాయి వాళ్ళింటికి వెళ్తుంటే, ఆ క్రిష్ణమూర్తి ఎదురొచ్చి పలకరించి వెళ్ళాడు. నేను విషయం పట్టించుకోకుండా వెళ్ళిపోయాను. తీరా అక్కడికి వెళ్ళాక ఆ ఇంటి వాళ్ళు కాఫీ, టిఫెన్లు ఇచ్చేసి, పిల్లను చూపించకుండానే బయటిక సాగనంపారు. విషయమేమిటని ఆరా తీస్తే మావాడి కోసం చూడాలనుకున్న పిల్ల ముందు రోజు రాత్రే ఎదురింటి అబ్బాయితో లేచిపోయందని తెలిసింది......" అని వాపోయింది విశాలాక్షి.

"ముప్పయిఏళ్ళుగా స్కూటర్ నడుపుతున్న నాకెప్పుడు చిన్న ప్రమాదం కూడా జరగలేద్సార్. అలాంటిది ఒకసారి నేను బ్యాంకు నుండి బయటికి వెళ్తుంటే కృష్ణమూర్తి ఎదురొచ్చాడు. అర్జెంటు పని మీద వెళ్తున్న నేను ఆ విషయం గమనించకుండా ముందుకెళ్ళిపోయాను. రోడ్లోకి అలా వెళ్ళానో లేదో వెనక నుండి వచ్చిన ఆటో నా స్కూటర్ని గుద్దేసింది. ఆ దెబ్బతో కాలు విరిగి నెల్రోజులు ఆస్పత్రిలో పడ్డాను. ఆ నొప్పి ఇప్పటి దాకా తగ్గలేదు." అని అని చప్పాడు హెడ్ అక్కౌంటెంట్ హనుమంతరావు. "నాపెద్ద కొడుకు ఒకసారి కాంపిటేషన్ ఎగ్జామ్స్ రాయడానికి వెళ్తుంటే, మా వాడికి పరిచయమున్న కృష్ణమూర్తి ఎదురొచ్చి, ఏం బాబూ పరీక్ష రాయడానికి వెళ్తున్నావా, బాగా రాయి... అని చెప్పాడట....అదేం చిత్రమో మావాడు సంవత్సరం పాటు కష్టపడి చదివిరాసిన పరీక్షల పేపర్లు అక్కడెక్కడో లీక్ అయ్యాయని మొత్తం పరీక్షలు రద్దు చేసి పారేసారు."అని చెప్పాడు. ఫీల్డాఫీసర్ వరాంకుశం.

"ఒకసారి నేనలా సైకిల్లో వెళ్తూ కృష్ణమూర్తి ఎదదురొస్తుండగా చూసీ చూడనట్లు ముందుకు వెళ్ళి పోయాన్సార్. కానీ నన్ను చూసి అతను "ఏమోయ్ అప్పారావు" అని గట్టిగా కేకేసి పిల్చాదు. నేను తల తిప్పి వెనక్కి చూసె లోపలే, నా సైకిల్ వెళ్ళి లారీని గుద్దేసింది. దాంతో ప్రాణం పోయినంత పనై నా తలకు మూడు కుట్లు పడ్డాయి." అని చెప్పకొచ్చాడు



సుపుత్రిక

ఎప్పుడూ వివాదాల్లో చిక్కుకోడం మొదటు ఏదో ఒక సెన్సేషన్ చేయనిదే నిద్రపోని మమతా కులకర్ణి ఫైట్ మాస్టర్ టినూవర్మను పెళ్లి చేసుకుందన తెగ వార్తలు వచ్చాయి. అయితే మమతా కులకర్ణి తల్లి మాత్రం అతన్ని చూస్తేనే రుసరుసలాడ్తుందట. అంతే కాదు ఉన్నత స్థాయి పోలీసు అధికారి అయిన తన భర్త ని టినూకి గుణపాఠం చెప్పమని తెగ సతాయిస్తోంది.

అటెండర్ అప్పారావు.

"ఎప్పుడో జరిగిపోయిన విషయాల దాకా ఎందుకండి బాబూ...మొన్నటికి మొన్న కొత్తగా మంత్రి పదవి వచ్చిన మనూరి ఎమ్మెల్యే హైదరాబాద్‌కు వెళ్తున్నపుడు కృష్ణమూర్తి ఎదురు వెళ్ళాడట. ఆ దెబ్బతో గవర్నమెంట్ పడిపోయి, మనోడి మంత్రి పదవి ఊడిపోయి ఎందుకూ పనికి రాని మామూలు ఎమ్మెల్యేగా అఘోరిస్తున్నాడు."అని చెప్పాడు సూరి.

ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విధంగా తమ అనుభవాలు చెవ్పుంటే అది వింటున్న సుబ్బారావు ఒళ్ళు భయంతో గగుర్పొడించింది. దాంతో పెరిగిపోతున్న బి.పి ని అదుపు చేసుకుంటూ "ఇంతకూ ఇప్పుడు నన్నేం చేయమంటారయ్యా"అని దీర్ఘంగా అడిగాడతను.

"వీలైతే ఆ ఇల్లు వదిలేయండి సార్....లేకపోతే ఆ వీధిలో వున్నన్నాళ్ళూ బయటకి వెళ్తున్నపుడు కృష్ణమూర్తి ఎదురురాకుండా జాగ్రత్త పడండి. కొత్త వాళ్ళతో కోరి మరీ పరిచయాలు పెంచుకొనే కృష్ణమూర్తితో పరిచయం పెంచుకోక పోవడం మంచింది."అని సిబ్బంది అందరూ ఒక్కొక్కరూ ఒక్కో విధంగా అతనికి సలహా ఇచ్చారు.

ఆ టవున్లో అన్ని వసతులున్న వేరే ఇల్లు అంత సులభంగా దొరకదు కాబట్టి దేవునిపై భారమేసి ఆ వీధిలోనే వుండిపోయాడు సుబ్బారావు.

ఆ వీధిలో చేరి నెలరోజులైనా కృష్ణమూర్తి జాడ లేకపోవడంతో దాదాపుగా అతని విషయమే మర్చిపోయి పూర్తిగా తన దైనందిక వ్యవహారాలలో మునిగి పోయాడు సుబ్బారావు.

* * * *

ఆ రోజు ఆదివారం కావడంతో తన ఇంటి వరండాలో తీరిగ్గా కూర్చొని పేపరు తిరగేస్తున్న సుబ్బారావు,తుప్పు పట్టిన ఆ ఇంట గేటు కిరుమంటూ తెరుచుకుంటున్న శబ్దం వినిపించడంతో తలెత్తి చూసాడు.

అరవై ఏళ్ళ పెద్దమనిషి ఒకాయన గేటు తీసుకొని లోపలికి వస్తుండటం కన్పించిందతనికి, పొడుగూ, పొట్టికాని మధ్యస్థ ఆకారం, ముందుకు పొడుచుకొచ్చిన బానపొట్ట, లావుగా వున్న బుగ్గలో సగం అణగిపోయినా సూటిగా కన్పిస్తున్న ముక్కు, దానిపై కన్పిస్తున్న దళసరి కంటద్దాలు, నెత్తిమీద నాలుగంటే నాలుగు వెంట్రుకలున్న బోడిగుండు లాంటి బట్టతల, ఛామన ఛాయ, కాళ్ళకు అకు చెప్పలతో వున్న ఆ పెద్ద మనిషిని ఎక్కడా చూసిన జ్ఞాపకం రాలేదు సుబ్బారావుకు.....

కానీ లోపలికి వచ్చిన ఆ పెద్దమనిషి మాత్రం ఎంతో కాలంగా పరిచయ మున్నవాడిలా,"ఏం..సార్....బాగున్నారా? "అని అడిగాడు.

దాంతో సుబ్బారావుకు ఏం చెప్పాలో అర్ధంకాక ఒక వెధవ నవ్వు నవ్వి, కూర్చోవడానికి అతనికి కుర్చీ చూపించి, ఆ తరువాత కాఫీ పంపించమంటూ ఇంట్లో వున్న తన భార్యకి కేకేసి చెప్పాడు. ఆ తర్వాత "ఇంతకూ మీరు...." అని అర్ధోక్తిలో అడిగాడు.

"అయ్యో ...నేనెవరో మీకు చెప్పలేదు కద్సార్.... నా పేరు కృష్ణమూర్తి. రిటైర్డ్ ఎంప్లాయీని, ఈ సందులోనే రెండిళ్ళ అవతలే మా ఇల్లుంది....ఇరుగు పొరుగు అందరూ కలసి మెలసి వుండాలే తత్వం నాది, అందుకే నెల రోజులుగా ఊళ్ళో లేని నేను ఈ రోజు రాగానే మీ గురించి తెలుసు కొని మిమ్మల్ని పలకరిద్దామని వచ్చాను....."అంటూ తన గురించి తాను పరిచయం చేసుకున్నాడు ఆ పెద్ద మనిషి.

కృష్ణమూర్తి అనే పేరు అంతకు ముందే ఎప్పుడో విన్నట్లు అన్పించడంతో, తానెక్కడ విన్నాడో గుర్తు చేసుకోవడానికి ఒకటికి, రెండు సార్లు ఆ పేరే మననం చేసుకున్న సుబ్బారావుకు తాను బ్యాంకుకు వచ్చిన మొదటి రోజే స్టాఫంతా హెచ్చరించిన దుశ్శకునం కృష్ణమూర్తి గుర్తొచ్చేసాడు.

దాంతో అలెర్ట్ అయిపోయిన సుబ్బారావు, కృష్ణమూర్తి చెప్పున్నది వినీ, విననట్లుగా వుంటూ ముక్తసరి గా మాట్లాడి అతను మాట్లాడుతుండగానే ఇక మీరు వెళ్ళొచ్చు..... అనే ధోరణిలో లేచి నిలబడి ఇంట్లోకి వచ్చేసాడు.

తన చర్యలతో ఒక పెద్ద మనిషి మనసు నొప్పించానని బాధ పడ్డేదు గానీ,

ఈ దెబ్బకు కృష్ణమూర్తి మళ్ళీ తన ఇంటివైపుకు రాడని సంతోష పడ్డాడు. కాని అతని అంచనా తప్పని ఆ తర్వాత తేలిపోయింది.

* * * *

సుబ్బారావు వద్దనుకుంటున్నా కృష్ణమూర్తి అతనితో మాట్లాడటం, ఇంటికి రావడం మానుకోలేదు. పైగా అతని భార్యకు బాబాయిగా, కుటుంబంలో అందరికీ అప్తుడుగా తయారైయ్యాడు.

అయితే సుబ్బారావు మాత్రం కృష్ణమూర్తి విషయంలో తన ధోరణి మార్చు కోకుండా కొంతకాలం ముక్తసరిగా మాట్లాడుతూ, అంటీ ముట్టనట్లు వ్యవహరించినా కొన్ని రోజులకు తన భార్య పోరు పడలేక తప్పనిసరిగా అతనితో అవీ, ఇవీ మాట్లాడుతూ పరిచయం పెంచుకోవాల్సి వచ్చింది. కానీ కృష్ణమూర్తితో పరిచయం పెరిగినా తాను బయటికి వెళ్ళేటప్పుడు అతను ఎదురుపడకుండా చూసుకుంటున్నాడు.

అయినా అతని దుశ్శకునం వల్ల ఎప్పుడో ఒకసారి తనకు ప్రమాదం జరగగలదనే భయం సుబ్బారావును నీడలా వెంటాడుతూనే వుంది. అతను భయపడుతున్న ప్రమాదం ఊహించని విధంగా ఒకరోజు రానే వచ్చింది.

* * * *

ఆ రోజు బ్యాంకులో ఆడిట్ ఇన్స్పెక్షన్ వుండటంతో ఉదయం ఎనిమిది గంటలకే హడావుడిగా స్నానం చేసి బ్యాంకు కు బయల్దేరాడు సుబ్బారావు.

స్కూటర్ ను ఇంటి ముందుకు పోనిచ్చి, గేరుమార్చి స్పీడు పెంచు తుండగానే సరిగ్గా ఆ సమయానికి తన ఇంట్లో నుండి సైకిల్ తీసుకుని కృష్ణమూర్తి బయటకి వచ్చాడు.

ఇద్దరూ ఎదురెదురుగా వచ్చాక గానీ సుబ్బారావు,కృష్ణమూర్తి ని గమనించ లేదు.

బహుశా అతను మార్కెట్టుకు వెళ్తున్నాడేమో సైకిల్ హ్యాండిల్‌కు బ్యాగు తగిలించుకెళ్తూ, సుబ్బారావును చూసి పలకరింపుగా నవ్వాడు.

కృష్ణమూర్తి ఎదురురాకతో కంగారు పడిపోయిన సుబ్బారావు మొఖమంతా భయంతో వివర్ణమయింది.

కృష్ణమూర్తి తనను దాటిపోయినా అతని ముఖం తననింకా వెంటాడుతూనే వున్నట్లు అనిపించిందతనకి.

అందుకే వెనక్కి వెళ్ళి పోదామనుకున్నాడు. కానీ ఇంట్లోకి వెళ్ళి రావడానికి తగిన సమయం లేక పోవడంతో తప్పనిసరై ముందుకు సాగిపోయాడు. అయితే కృష్ణమూర్తి ఎదురొచ్చిన ఆ రోజు తనకేం జరుగుతుందో అనే భయం అతడ్ని నిలువెల్లా ఆవరించుకొని రకరకాల ఆలోచనల్ని రేకెత్తించింది.

* * * *

బ్యాంకులో ఒక పక్క ఆడిటింగ్ జరుగుతుంటే, సుబ్బారావు గుండెలు దుశ్శకునాన్ని తలుచుకొని భయంతో గుబగుబలాడుతున్నాయి. ఈ రోజు తనకేం ప్రమాదం జరుగుతుందో అనే ఆదుర్దాతో గంట, గంట కోసారి గ్లాసెడు నీళ్ళు తాగి బాత్‌రూమ్ కు వెళ్ళొస్తున్నాడతను. అతని అవస్థను ఆడిటర్లు కూడా గమనించి, బహుశా బ్యాంకు లెక్కల్లో అవకతవకలు చేసి వుంటాడని ఊహించి మరింత నిశితంగా లెక్కలు పరిశీలించారు. కానీ లెక్కల్లో ఎక్కడా వారికి తేడా కన్పించలేదు.

ఆడిటర్ల లాగానే అతని అవస్థలు గమనిస్తున్న బ్యాంకు స్టాఫ్‌లో ఎవరో ధైర్యం చేసి అసలు విషయమేమిటని సుబ్బారావును అడిగారు. అయినా అతను వెంటనే అసలు సంగతి చెప్పకపోవడంతో స్టాఫంతా ఒక్కొక్కరు ఒక్కో విధంగా ఊహించుకొని అతడిని పలు విధాలుగా ఊరడించారు. కొన్ని నిమిషాల పాటు వారి సానుభూతి ప్రవచనాలు, ధైర్యం చెప్పే హితవచనాలు విన్నాక అప్పటికైనా తాను అసలు విషయం చెప్పకపోతే వారు ఇంకేదో ఊహించుకుని అపార్థం చేసుకొనే అవకాశం ఉందనిపించి, తాను బ్యాంకు కు వస్తుండగా కృష్ణమూర్తి ఎదురొచ్చిన సంగతి గురించి చెప్పేసాడు సుబ్బారావు. అది విని,

"అయ్యబాబోయ్.... కృష్ణమూర్తి ఎదురొచ్చాడా?" అంటూ ఒకరు భయాన్ని ప్రకటిస్తే, ఇంకొకరు



సిన్సియర్

ఊర్మిళ,అక్షయ్ కుమార్‌తో ఓ పాట షూటింగులో పాల్గొన వలసి వచ్చింది. పైగా వాన పాట. ఆమె చాలాభాగానటించింది అందరూ తెగ మెచ్చు కుంటున్నారు. కానీ ఆ సమయంలో ఆమెకు 103డిగ్రీల జ్వరం ఉందని మాత్రం ఎవరికీ తెలీదు.

ఆ సాయంత్రం ఇన్స్పెక్షన్ ముగించి వెళ్ళిపోతుండగా, ఆడిటింగ్ అధికారి సుబ్బారావుతో కరచాలనం చేస్తూ....

"కంగ్రాచ్యులేషన్స్ సుబ్బారావు గారూ, మన బ్యాంకు బ్రాంచీలన్నింటిలోకీ పర్‌ఫెక్ట్ గా ఉన్నది మీ బ్రాంచే.... పైగా మీరొచ్చిన ఈ రెండు నెలల్లోనే డిపాజిట్లు బాగా పెంచ గలిగారు. ఈ విషయం గురించి హెడ్డాఫీస్ కు తెలిపి మీకూ, మీ స్టాఫ్ కూ స్పెషల్ ఇంక్రిమెంట్లు వచ్చేలా చూస్తాను"అని చెప్పి వెళ్ళాడు. ఆ మాటలతో రవ్వంత ఊరట చెందాడతను.

బ్యాంకు మూసేసిన తరువాత సిబ్బంది చెప్తున్న జాగ్రత్తలు వింటూ దేవుడిపై భారమేసి స్కూటర్ పై ముందుకు కదిలాడు....

* * * *

స్కూటర్ పై ముందుకు కదలిన సుబ్బారావు ట్రాఫిక్ రద్దీని జాగ్రత్తగా చూసుకుంటూ, ప్రమాదాలు పొంచి వుండే రోడ్లలో జాగ్రత్తగా ముందు కెళ్తూ, ఒళ్ళంతా కళ్ళు చేసుకొని ఐదు కిలో మీటర్ల స్పీడుతో స్కూటర్ని ముందుకు పోనిస్తూ, మనసులో మృత్యుంజయ జపం చేస్తూ ఎట్టకేలకు క్షేమంగా ఇంటికి చేరుకున్నాడు.

ఇంటికి చేరాక అంత వరకు గుండెలపై పెట్టిన బరువేదో దింపేసినట్లు హాయిగా అనిపిస్తుండగా విశ్రాంతిగా కుర్చీలో కూలబడ్డాడు. ఇక గండం పూర్తిగా గడిచి పోయిందని పించాక వెచ్చని నీళ్ళతో స్నానం చేసి మంచంపై మేను వాల్చాడు.

పొద్దున్నుండీ మహా టెన్షన్‌తో అలసి పోయాడేమో క్షణాల్లో గాఢ నిద్ర పట్టేసిందతనికి.

x x x సాయంత్రం ఆరుగంటలకు నిద్రపోయిన సుబ్బారావును రాత్రి ఎనిమిదిన్నర గంటలు కావొస్తుండగా అతని భార్య ప్రమీల తట్టి లేపింది.

"ఏమిటండీ ఆ మొద్దు నిద్ర, లేవండి భోం చేసి పడుకుందురు గానీ "అని

నిద్ర నుండి మేల్కొని పైకి లేచి కూర్చున్న సుబ్బారావుతో,

"అన్నట్లు మీకో విషయం చెప్పడం మరిచానండీ....పొద్దున్న మార్కెట్టుకు వెళ్ళిన కృష్ణమూర్తి బాబాయికి ఆక్సిడెంట్ అయిందట..కాలు విరిగి, తలకు దెబ్బలు కూడా తగిలాయట. పరిస్థితి సీరియస్‌గా వుండటంతో ఆయన్ని నర్సింగ్ హోమ్‌లో చేర్పించారట. మనం కూడా వెళ్ళి చూసి వద్దాం, మీరు త్వరగా తయారవండి" అని చెప్పింది ప్రమీల.

ఆమె చెబుతున్నదంతా పూర్తిగా విన లేదు సుబ్బారావు.

కృష్ణమూర్తికి యాక్సిడెంట్ అయిందన్న మాట వినగానే నిశ్చేష్టుడై పోయాడతను.

ప్రమీల ఇంకా ఏదో చెబుతూనే వుంది.

" పాపం... పెద్దాయన బయటకెళ్తూ ఎవరి మొఖం చూసాడో ఏమో, ప్రాణం పోయినంత పనైంది " అంటోందామె.

"కృష్ణమూర్తి తనకు ఎదురొస్తే, అతనికి తాను ఎదురొచ్చాను....అతని శకునం వల్ల తనకేమీ జరక్కపోయినా తన శకునం వల్ల కృష్ణమూర్తికి కీడు జరిగిందన్న విషయం సుబ్బారావు కు మింగుడు పడడంలేదు.

ఎవరికైనా అంతే కదా?!